


అడుగు తీసి, అడుగు

టామీ డి పోలా

తెలుగు : కె. సురేష్

Bobby loved to be with his grandfather, Bob. They did so many things together.

Then Bob suffered a stroke, and Bobby was frightened and confused until he realized that even though Bob couldn't move or talk, he knew what was happening around him.

And it was Bobby who began to help Bob with some of the things his grandfather had helped him to learn—how to eat by himself, to talk, and even to walk again.

In this companion volume to *Nana Upstairs and Nana Downstairs*, Tomie de Paola lovingly and perceptively explores the relationship between a child and his grandfather in a situation experienced by many families.


బాబీకి తన తాతయ్య బాబ్‌తో సమయం గడపటం చాలా ఇష్టం. ఇద్దరూ కలిసి ఎన్నో పనులు చేసేవాళ్లు.

బాబ్‌కి మెదడులో రక్తనాళాలు గడ్డ కట్టినప్పుడు బాబీ మొదట భయపడ్డాడు, గందరగోళానికి గురయ్యాడు. బాబ్ నడవ లేకపోయినప్పటికీ, మాట్లాడ లేకపోయినప్పటికీ తన చుట్టుపక్కల ఏం జరుగుతోందో అతడికి తెలుస్తోందని బాబీకి అర్థమయ్యింది.

తాతయ్య తనకి చినప్పుడు నేర్పించినట్టుగా ఇప్పుడు అతడు తనంతట తాను తినటానికి, మాట్లాడటానికి, తిరిగి నడవటానికి బాబ్‌కి బాబీ నేర్పించసాగాడు.

నానా అప్‌స్టేర్స్ నానా డౌన్‌స్టేర్స్ అన్న పుస్తకానికి జంటగా టామీ డి పోలా రాసిన ఈ పుస్తకంలో అనేక కుటుంబాలలో ఎదురయ్యే తాత – మనవళ్ల మధ్య ప్రేమ పూరిత అనుబంధాన్ని చిత్రించాడు.






Bobby was named after his best friend, his grandfather, Bob. When Bobby was just a baby, his grandfather told everyone, "Bobby will be three years old before he can say Grandpa, so I'm going to have him call me Bob."

And "Bob" was the first word Bobby said.

బాబీకి ఆ పేరు వాళ్ల తాతయ్య బాబ్ నుంచి వచ్చింది. అందరిలోకి తాతయ్యే అతనికి మంచి స్నేహితుడు. "నన్ను తాతయ్య అని పిలవటానికి బాబీకి చాలా సమయం పడుతుంది, అందుకే నన్ను బాబ్ అని పిలుస్తాడు," అని తాతయ్య అందరికీ చెప్పేవాడు.

బాబీ పలికిన మొట్టమొదటి మాట "బాబ్".




Bob was the one who helped Bobby learn to walk.

"Hold on to my hands, Bobby," his grandfather said. "Now one foot, now the other."

బాబీకి బాబ్ నడవటం నేర్పించాడు.


"నా చెయ్యి పట్టుకో, బాబీ," తాతయ్య చెప్పాడు. "ముందు ఒక అడుగు, తరవాత ఒక అడుగు."




One of the best things Bob and Bobby did was to play with the old wooden blocks that were kept on a shelf, in the small sewing room under the front stairs.

మెట్ల కింద కుట్టు గదిలో అలమరాలో ఉన్న చెక్క దిమ్మలతో ఆడుకోవటం బాబీకి, బాబ్‌కి ఎంతో ఇష్టంగా ఉండేది.

The blocks had letters on two sides, numbers on two sides and pictures of animals and other things on the last two sides. Bob and Bobby would slowly, very slowly put the blocks one on top of the other, building a tall tower. There were thirty blocks.




ఈ దిమ్మలకి రెండు వైపుల అక్షరాలు, రెండు వైపుల అంకెలు, మిగిలిన రెండు వైపుల జంతువులు, ఇతర వస్తువుల బొమ్మలు ఉండేవి. బాబీ, బాబ్‌లు ఎంతో జాగ్రత్తగా ఒక దిమ్మ మీద మరొక దిమ్మ పేర్చుతూ ఎత్తైన ఆకారాన్ని పేర్చేవాళ్లు. మొత్తం ముప్పై దిమ్మలు ఉన్నాయి.


3
4
5
B
A
2




Sometimes the tower would fall down when only half the blocks were piled up.

ఒక్కొక్కసారి, సగం
దిమ్మలు పెట్టేసరికే స్తంభం
కూలిపోయేది.



Sometimes the tower would be almost finished.

అయితే ఒక్కొక్కసారి దాదాపు
అన్ని దిమ్మలు పేర్చగలిగేవాళ్లు.



"Just one more block," Bob would say.

"And that's the elephant block," Bobby would say.

And they would carefully put the elephant block on the very top.

But Bob would sneeze and the tower would fall down. Bobby would laugh and laugh.


"Elephants always make you sneeze, Bob," Bobby would say.

"We'll just have to try the next time," his grandfather would say.

"ఇంకా ఒక్క దిమ్మ మాత్రమే ఉంది," బాబ్ అనేవాడు.

"అది ఏనుగు బొమ్మ ఉన్న దిమ్మ," బాబీ అనేవాడు.

ఎంతో జాగ్రత్తగా ఏనుగు దిమ్మను అన్నింటికంటే పైన పేట్టేవాళ్లు.



అప్పుడు బాబ్‌కి తుమ్ము వచ్చి
అది మొత్తం పడిపోయేది. బాబీ
పడీ, పడీ నవ్వేవాడు

"ఏనుగు వల్ల నీకు ఎప్పుడూ
తుమ్ము వస్తుంది," బాబీ
చెప్పేవాడు.

"మళ్లీ ప్రయత్నిద్దాం," అనేవాడు
తాతయ్య.



Then Bob would sit Bobby on his knee and tell him stories.

"Bob, tell me the story about how you taught me to walk," Bobby would say.

తరవాత బాబీని తన వడిలో కూర్చోబెట్టుకుని బాబ్ కథలు చెప్పేవాడు.

"నాకు నడవటం ఎలా నేర్పించావో చెప్పు, బాబ్," బాబీ అడిగేవాడు.



And his grandfather would tell Bobby how he held Bobby's hands and said, "Now one foot, now the other. And before you knew it . . ."

బాబీ చేతులు పట్టుకుని, "ముందు ఒక అడుగు, తరవాత అడుగు తీసి అడుగు. నీకు తెలిసే లోగా నడక వచ్చేసింది..." అని తాతయ్య చెప్పేవాడు.



On Bobby's fifth birthday, Bob and he had a special day. They went to the amusement park. They rode a roller coaster, ate hot dogs and ice cream. They had their pictures taken in a machine, and they sang a song and made a phonograph record.

బాబీ అయిదవ పుట్టిన రోజును బాబీ, వాళ్ల తాతయ్య ఎంతో ప్రత్యేకంగా జరుపుకున్నారు. వాళ్లిద్దరూ ఎమ్యూజ్‌మెంట్ పార్కుకి వెళ్లారు. అక్కడ రంగుల రాట్నం ఎక్కారు, పకోడీలు తిన్నారు, ఐస్‌క్రీం తిన్నారు. వాళ్లిద్దరూ కలిసి ఫొటో దిగారు, కలిసి పాట పాడి ఒక ఫోనోగ్రాఫ్ రికార్డు తీసుకున్నారు.

And when it got dark, they watched the fireworks.



చీకటి పడిన తరవాత

టపాసులు కాల్చటం చూశారు.

On the way home, Bob told Bobby stories.


"Now, tell me the story about how you taught me to walk," Bobby said.

And Bob did.

ఇంటికి తిరిగి వెళ్లే దారిలో బాబీకి బాబ్ కథలు చెప్పాడు.

"నువ్వు నాకు నడవటం నేర్పించిన కథ చెప్పు, తాతా," బాబీ అడిగాడు.

బాబ్ ఆ కథ చెప్పాడు.



Not long after Bobby's birthday, his grandfather got very sick. Bobby came home and his grandfather wasn't there.

"Bob is in the hospital," Dad told Bobby. "He's had what is called a *stroke*."

"I want to go see him," Bobby said.


"You can't, honey," Mom told him. "Right now Bob's too sick to see anyone. He can't move his arms and legs, and he can't talk. The doctor's not sure if he knows who anyone is. We'll just have to wait and hope Bob gets better."

బాబీ పుట్టిన రోజు తరవాత కొద్ది రోజులకే తాతయ్య చాలా జబ్బు పడ్డాడు. బాబీ బడి నుంచి వచ్చేటప్పటికి అతడు ఇంటి వద్ద లేడు.

"బాబ్ ఆసుపత్రిలో ఉన్నాడు," బాబీకి వాళ్ల నాన్న చెప్పాడు. "అతడి మెదడులో రక్తం గడ్డ కట్టింది."

"తాతయ్యని చూడాలని ఉంది," బాబీ అన్నాడు.

"ఇప్పుడు చూడలేవు, బిడ్డా," తల్లి అతడికి చెప్పింది. "ఇప్పుడు బాబ్ ఎవరినీ చూసే స్థితిలో లేడు. అతడు కాళ్లు, చేతులు కదిలించలేడు, మాటలు కూడా మాట్లాడ లేడు. అతడు ఎవరినీ గుర్తు పట్టకపోవచ్చని డాక్టరు చెపుతున్నారు. బాబ్‌కి నయం అవుతుందని ఎదురు చూడటం తప్పించి మనం చెయ్యగలిగింది ఏమీ లేదు."





Bobby didn't know what to do. He didn't want to eat; he had a hard time going to sleep at night. Bob just *had* to get better.

ఏం చెయ్యాలో బాబ్‌కి పాలుపోలేదు. అతడికి ఏమీ తినాలని అనిపించటం లేదు. రాత్రి పూట నిద్ర రావటం లేదు. బాబ్‌కి తొందరగా తగ్గిపోవాలి.



Months and months and months went by. Bob was still in the hospital. Bobby missed his grandfather.


అలా కొన్ని నెలలు గడిచిపోయాయి. బాబ్ ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నాడు. బాబీకి తాతయ్య బాగా గుర్తుకొస్తున్నాడు.

One day when Bobby came home from school, his father told him that Bob was coming home.

"Now, Bobby," Dad said, "Bob is still very sick. He can't move or talk. When he sees your mother and me, he still doesn't know who we are, and the doctor doesn't think he'll get any better. So, don't be scared if he doesn't remember you."

ఒక రోజు బాబీ బడి నుంచి తిరిగి వచ్చిన తరవాత తాతయ్య త్వరలోనే ఇంటికి తిరిగి వస్తాడని వాళ్ల నాన్న చెప్పాడు.

"చూడు, బాబీ," నాన్న చెప్పాడు, "బాబ్ ఇంకా జబ్బుగానే ఉన్నాడు. అతడు నడవలేడు, మాట్లాడ లేడు. మీ అమ్మనీ, నన్నూ చూసినా అతడు గుర్తించటం లేదు. అతడికి పూర్తిగా బాగవుతుందన్న నమ్మకం డాక్టరుకి కూడా లేదు. అతడు నిన్ను గుర్తు పట్టకపోయినా బాధపడవద్దు, భయపడవద్దు."




But Bobby *was* scared. His grandfather *didn't* remember him. He just lay in bed.




కానీ, బాబీ భయపడ్డాడు. తాతయ్య నిజంగానే అతడిని గుర్తు పట్టలేదు. అలా మంచంలో పడుకుని ఉండేవాడు, అంతే.

And when Dad carried him, Bob sat in a chair. But he didn't talk or even move.



నాన్న ఎత్తుకుని వస్తే
అతడు కుర్చీలో కూర్చుంటాడు.
కానీ అతడు మాట్లాడేవాడు
కాదు, కదిలేవాడు కాదు.



One day, Bob tried to say something to Bobby, but the sound that came out was awful. Bobby ran out of the room.

ఒక రోజు, బాబీకి ఏదో చెప్పటానికి బాబ్ ప్రయత్నించాడు. అతడి గొంతు నుంచి గుడగుడ మంటూ వింత శబ్దం వచ్చింది. భయపడిన బాబి గది నుంచి బయటకు పరిగెత్తాడు.



"Bob sounded like a monster!" Bobby cried.

"He can't help it, Bobby," Mom said.

"బాబ్ మాటలు రాక్షసుడి లాగా ఉన్నాయి!" బాబీ ఏడ్చాడు.

"తాతయ్య అలా తప్పించి మాట్లాడ లేడు," అమ్మ చెప్పింది.

So, Bobby went back to the room where Bob was sitting. It looked like a tear was coming down Bob's face.

"I didn't mean to run away, Bob. I was scared. I'm sorry," Bobby said. "Do you know who I am?"

Bobby thought he saw Bob blink his eye.

"Mom, Mom," Bobby called. "Bob knows who I am."

"Oh, Bobby," Mom said. "You're just going to upset yourself. Your grandfather doesn't recognize any of us."


దాంతో బాబ్ కూర్చున్న గదిలోకి బాబీ మళ్లీ వెళ్లాడు. బాబ్ కంటి నుంచి కన్నీటి చుక్క కారుతున్నట్టు అనిపించింది.

"నేను పారిపోవాలని అనుకోలేదు, బాబ్. నాకు భయం వేసింది. ఏమీ అనుకోవద్దే," బాబీ చెప్పాడు. "నేను ఎవరో నీకు తెలుసా?"

బాబ్ కనురెప్ప ఒకసారి కొట్టుకుందని బాబీకి అనిపించింది.

"అమ్మా! అమ్మా!" బాబీ అరిచాడు. "నేను ఎవరో బాబ్‌కి తెలుసు."

"చూడు, బాబీ," అమ్మ చెప్పింది. "నువ్వు తరవాత బాధపడతావు. తాతయ్య మనల్ని ఎవరినీ గుర్తు పట్టటం లేదు."



But Bobby knew better. He ran to the small sewing room, under the front stairs. He took the blocks off the shelf and ran back to where Bob was sitting.


Bob's mouth made a small smile.

Bobby began to build the tower.

కానీ, బాబీకి నమ్మకంగానే ఉంది. అతడు మెట్ల కింద కుట్టు గదికి పరిగెత్తాడు. అక్కడి నుంచి చెక్క దిమ్మలు తీసుకుని తాతయ్య కూర్చున్న గదిలోకి తెచ్చాడు.

బాబ్ ముఖంలో చిన్న నవ్వు కదలాడింది.

బాబీ వాటిని ఒక దాని మీద ఒకటి పేర్చటం మొదలుపెట్టాడు.




Halfway . . .
Almost to the top . . .
Only one block left.


సగం పెట్టాడు....

చివరి దాకా వచ్చాడు...

ఇప్పుడు ఇంకా ఒక్కటే మిగిలింది.







"OK, Bob," said Bobby. "Now the elephant block." And Bob made a strange noise that sounded like a sneeze.


"చూడు, బాబ్," బాబీ అన్నాడు. "ఇప్పుడు ఏనుగు దిమ్మ ఒక్కటే మిగిలింది." అప్పుడు తుమ్ము లాగా బాబ్ వింత శబ్దం చేశాడు.

The blocks fell down and Bob smiled and moved his fingers up and down.


Bobby laughed and laughed. Now he knew that Bob would get better.

అప్పుడు దిమ్మలు పడిపోయాయి. బాబ్ నవ్వాడు, వేళ్లు పైకి, కిందకి కదిలించాడు.

బాబీ పడీ, పడీ నవ్వాడు. బాబ్‌కి తగ్గిపోతుందని ఇప్పుడు అతనికి నమ్మకం కుదిరింది.



And Bob did. Slowly, he began to talk a little. It sounded strange but he could say "Bobby" just as clear as day. Bob began to move his fingers and then his hands. Bobby still helped to feed his grandfather, but one day Bob could almost hold a spoon by himself. But, he still couldn't walk.



నిజంగానే బాబ్ మెల్లగా కోలుకోసాగాడు. కొంచెం, కొంచెం మాట్లాడు తున్నాడు. వింతగా అనిపించవచ్చు కానీ "బాబీ" అని స్పష్టంగా అన గలుగుతున్నాడు. బాబ్ మొదట వేళ్లు కదిలించాడు, తరవాత చెయ్యి కదిలించసాగాడు. తాతయ్యకి బాబీ తినిపిస్తున్నాడు. అయితే ఒక రోజు అతడు తనంతట తాను స్పూను పట్టుకోగలిగాడు. కానీ, ఇంకా నడవ లేక పోతున్నాడు.

When the weather got nice and warm, Dad carried Bob out to a chair set up on the lawn. Bobby sat with him.

"Bobby," Bob said. "Story." So, Bobby told Bob some stories.



రోజులు కొంచెం వెచ్చబడుతున్నాయి. అప్పుడు, నాన్న బయట కుర్చీ వేసి బాబ్‌ని ఎత్తుకుని వెళ్లి అందులో కూర్చోబెట్టేవాడు. బాబీ అతని తోపాటు కూర్చునేవాడు.

"బాబీ," తాతయ్య అన్నాడు. "కథ." అప్పుడు బాబీ కొన్ని కథలు చెప్పాడు.

Then, Bob stood up very slowly.

"You. Me. Walk," said Bob.

Bobby knew exactly what Bob wanted to do.

Bobby stood in front of Bob and let Bob lean on his shoulders.

"OK, Bob. Now one foot."

Bob moved one foot.

"Now the other foot."

Bob moved the other.

ఒక రోజు, బాబ్ మెల్లగా లేచి నిలబడ్డాడు.

"నువ్వు. నేను. నడక," అన్నాడు బాబ్.

బాబ్‌కి ఏం కావాలో బాబీకి తెలిసింది.

బాబీ తాతయ్య ముందు నుంచున్నాడు. బాబ్‌ని తన భుజాలకు ఆనుకోనిచ్చాడు.

"సరే, బాబ్. ముందు ఒక అడుగు."


బాబ్ తన కాలుని ముందుకి ఒక అడుగు వేశాడు.


"ఇప్పుడు రెండవ అడుగు." ఇప్పుడు బాబ్ రెండవ కాలు ముందుకు వేశాడు.



By the end of the summer, Bob and Bobby could walk to the end of the lawn and Bob could talk better and better each day.

వేసవి ముగిసే నాటికి లాన్ ఈ చివర నుంచి ఆ చివర దాకా బాబ్ నడవగలుగుతున్నాడు. రోజు రోజుకీ బాబ్ బాగా మాట్లాడ గలుగుతున్నాడు.





On Bobby's sixth birthday, Bobby got the blocks. Slowly he built up the tower. Only one block to go.


"Here, elephant block," Bob said.

Bobby put it on top.

బాబీ ఆరవ పుట్టిన రోజున అతడు చెక్క దిమ్మలు తీశాడు. అతడు మెల్లగా ఒక దాని మీద ఒకటి పెట్టసాగాడు. చివరికి ఒక్కటే మిగిలింది.

"ఇదిగో, ఏనుగు దిమ్మ," బాబ్ అన్నాడు.

బాబీ దానిని అన్నింటికంటే పైన పెట్టాడు.



Bob sneezed!

"Elephants always make you sneeze, Bob," Bobby said. "We'll just have to try the next time. Now, tell me some stories."

Bob did.

అప్పుడు బాబ్ తుమ్మాడు!

"ఏనుగు దిమ్మకి నువ్వు ఎప్పుడూ తుమ్ముతావు," బాబీ అన్నాడు. "మరోసారి ప్రయత్నిద్దాం. ఇప్పుడు కథలు చెప్పు."

బాబ్ కథలు చెప్పాడు.

Then Bob said, "Bobby, tell story how you teach Bob to walk."

"Well, Bob, you leaned on my shoulders and then I said, 'Now one foot, now the other.' And before you knew it . . ."

అప్పుడు బాబ్ అన్నాడు, "బాబీ, బాబ్‌కి నడవటం నేర్పించిన కథ చెప్పు."

"బాబ్, నువ్వు నా భుజాలకు ఆనుకున్నావు. అప్పుడు నేను, 'ముందు ఒక అడుగు, తరవాత ఒక అడుగు,' అని చెప్పాను. నీకు తెలియకుండానే..."

